ప్రజాశక్తి
శుక్రవారం 28 మార్చి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



## సమస్యలు పరిష్కరించండి..!

**ప్రజాశక్తి-నెల్లూరు** :జిల్లాకు వచ్చిన స్త్రీ శిశు సంక్షేమ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ, పీడీఇకి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనారోగ్యంతో మరణించిన వింజమూరు ప్రాజెక్టు పరిధిలోని జలదంకి వర్కరు కోటమ్మకు మట్టి ఖర్చులు ఇవ్వాలని కోరారు. కావలి సిడిపిఓ సౌజన్య బుచ్చి సిడిపిఓ గా ఉన్నప్పుడు 254 సెంటర్లకు ఇవ్వాల్సిన బకాయిలు ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున చెల్లించాల్సి ఉందన్నారు. అవి చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బుచ్చి వర్కర్ మోచెర్ల పెంచలమ్మకు 2018 నవంబర్ నుంచి 2019 సెప్టెంబర్ వరకు రావాల్సిన 11 నెలల వేతనం 1,10,000 సౌజన్య మేడం నిర్లక్ష్యం వల్లనే ఇప్పటివరకు ఆమెకు అకౌంట్లో పడలేదన్నారు. వెంటనే ఆమెకు చెందాల్సిన బకాయిలు చెల్లించాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు వై సుజాతమ్మ కార్యదర్శి షేక్ రెహనా బేగం సహాయ కార్యదర్శి ఎల్ వి శేషమ్మ మోచెర్ల పెంచలమ్మ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు

# జీతాలిచ్చారు..ఫ్యాక్టరీకి ఎసరు పెట్టారు..!

కోవూరు సహకార చక్కెర కర్మాగారాలను నడిపించడంలో ప్రభుత్వం చేతులెత్తేసింది. కాంగ్రెస్, టిడిపి, వైసిపి ముఖ్యమంత్రులు కార్మికులకు, జిల్లా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయారు. తాజాగా కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కార్మికులకు బకాయిలున్న రూ.26 కోట్లు ఇవ్వాలని అసెంబ్లీలో మాట్లాడిన విషయం తెలిసిందే. ఇందుకు అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇదే సమయంలో ఫ్యాక్టరీ స్థలాన్ని ఎపిఐఐసి అప్పగించి, ఇక్కడ పరిశ్రమలు పెట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. నెల్లూరు జిల్లాకు తలమానికగా నిలిచిన రాష్ట్రంలోని తొలి సహకార చక్కెర ఫ్యాక్టరీ ఇక చరిత్ర పుటల్లోనే చూసుకోవాల్సి వస్తుంది. 13 సంవత్సరాల నుంచి నలుగుతోన్న ఈ సమస్యకు పరిష్కరించినా జిల్లా ప్రజలు ఫ్యాక్టరీ ఇక ఉండదనే మాట జీర్ణించు కోలేకపోతున్నారు. 450 మంది కార్మికులు పనిచేసిన ఈ పరిశ్రమలో ప్రస్తుతం 8 మంది పర్మినెంట్ కార్మికులు పనిచేస్తున్నారు. 430 వరకు రిటైర్డ్ అయ్యారు. అందులో 200 మంది వరకు చనిపోయారు. తమ జీతాల కోసం ఎందరో నేతలు చుట్టూ తిరిగినా చివరికి ప్రశాంతిరెడ్డి సాధించిపెట్టింది. జీతాలు ఇవ్వడం అభినందనీ యమైనప్పటికీ, ఫ్యాక్టరీ మూసేయాలనే నిర్ణయం పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

**◆కాలగర్భంలో కోవూరు సుగర్ ఫ్యాక్టరీ**
**◆రూ.26 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం**
**◆124 ఎకరాలు ఎపిఐఐసికి అప్పగింత**

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

రాష్ట్రంలో సహకార రంగంలో మొట్టమొదటసారిగా కోవూరు సహకార చక్కెర కర్మాగారం ఏర్పాటుచేశారు. 1979లో సాలుచింతల వద్ద సుమారు 126 ఎకరాల్లో చక్కెర పరిశ్రమ నెలకొల్పారు. కోవూరు, విడవలూరు, బుచ్చితోపాటు అనేక ప్రాంతాల్లో రైతులు వ్యవసాయం నుంచి చెరకు సాగుకు పూనుకున్నారు. మంచి లాభాలు రావడంతో పాటు దేశంలోనే అత్యుత్తమ పరిశ్రమల్లో ఒకటిగా కోవూరు చక్కెర పరిశ్రమ నిలిచింది. అనేక మంది కార్మికులకు ఇది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ఇక్కడ తయారైన చక్కెర దేశ, విదేశాల్లో మంచి ప్రాచుర్యం పొందింది. 1981లో లేఆఫ్ చేశారు. చెరకు ఉత్పత్తి లేని కారణంగా నిలిచింది. 2002 నుంచి 2004 వరకు చెరకు ఉత్పత్తి లేని కారణంగా మరోసారి ఉత్పత్తి ఆగింది. 2004 ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాకు వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తానని ప్రకటించారు. అంతకు ముందు ఈ ఫ్యాక్టరీని ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడానికి ప్రయత్నాలు చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య నేతృత్వంలో రైతులు, రైతు సంఘాల నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ చర్యలను అడ్డుకున్నారు. 2005 వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కార్మికులు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించి, మళ్లీ కొద్ది రోజులు క్రషింగ్ చేశారు. పరిశ్రమలో ఆధునిక యంత్రాలను అమర్చకపోవడం, పాత యంత్రాలతోనే కాలం గడపడంతోపాటు, కొత్త యంత్రాలను కొనుగోలుకు నిధులు కేటాయిం చకపోవడంతో ఈ పరిశ్రమ నడకే కష్టంగా మారింది. 2013 నుండి మరింత కష్టాల్లో పరిశ్రమ మునిగి పోయింది. కనీసం అక్కడ పనిచేసే కార్మికులు జీతాలు ఇవ్వలేని, చెరువుకు రైతులకు బకాయిలు చెల్లించలేని స్థితికి చేరుకుంది. 2014లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు కోవూరు చక్కెర పరిశ్రమను పున:ప్రారంభిస్తామని చెప్పారు. పట్టించుకున్న పాపాన పోలేదు. అప్పట్లో రైతులకు చెల్లించాల్సిన రూ.5 బకాయిలిచ్చారు. పరిశ్రమ తిరిగి పున:ప్రారంభించడానికి ముందుకురాలేదు. అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యాక్టరీ ప్రారంభిస్తారని చెప్పారు. అది కార్యరూపం దాల్చలేదు. కార్మికులు నేతలు, ప్రభుత్వం, అధికారులు చుట్టూ తిరిగి మా బకాయిలు ఇవ్వండి అంటూ ప్రాధేయపడ్డారు. పస్తులతో జీవించారు. ఫ్యాక్టరీ మళ్లీ పున:ప్రారంభమవుతుందని ఆశపడ్డారు. పాలకులు నిర్లక్ష్యానికి కోవూరు సుగర్ ఫ్యాక్టరీ కాలగర్భంలో కలిసిపోతోంది.

**కోవూరు సుగర్ ఫ్యాక్టరీకి మంగళం ..!**

కోవూరు చక్కెర పరిశ్రమను తిరిగి ప్రారంభిస్తారని ఇప్పటి వరకు ఆశపడిన వారికి నిరాశే మిగిలింది. ముఖ్యమంత్రులు, రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్య, జగన్‌మోహన్‌రెడ్డి అందరూ మాటలు చెప్పి మరిచిపోయారు. కోట్లాది రూపాయలు విలువైన 126 ఎకరాల భూమిని అమ్మకం పెట్టడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప పరిశ్రమను తిరిగి ప్రారంభించడానికి ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. మూడేళ్ల క్రితం రెండు ఎకరాలు నెల్లూరు - ముంబయి జాతీయ రహదారి విస్తరణలో పోయింది. పరిహారంగా వచ్చిన కోటి రూపాయలు కొంత మంది కార్మికులు తలో లక్ష చొప్పున ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న 124 ఎకరాలను ఎపిఐఐసికి అప్పగించి, అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అందుకోసం అడుగులు వేసింది. కార్మికులు 13 సంవత్సరాల నుంచి జీతాల కోసం ఫ్యాక్టరీ పున:నిర్మాణం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేశారు. న్యాయం స్థానం ఆశ్రయించారు. అయినప్పటికీ ప్రభుత్వం కోవూరు ఫ్యాక్టరీ విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**"ప్రశాంతిరెడ్డి" చొరవతో జీతాలు..**

కోవూరు సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావాల్సిన జీతాల కోసం పదమూడు సంవత్సరాల నుంచి వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించారు. సుమారు రూ.26 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి ఇటీవల అసెంబ్లీలో కోవూరు సుగర్ ఫ్యాక్టరీ విషయంలో మాట్లాడారు. కార్మికులకు జీతాలు ఇవ్వాలని సిఎంను కోరారు. అందుకు అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్మికులకు బాకాయిలున్న రూ.26 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ చొరవను అందరూ అభినందిస్తున్నా కోవూరు సుగర్ ఫ్యాక్టరీని నిలుపుకోడానికి ఎంఎల్ఎతోపాటు, అధికారపార్టీ నేతలు ఎవరూ ప్రయత్నాలు చేయలేదన్న విమర్శలు న్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులు ఇబ్బందులు అర్థం చేసుకొని జీతాలు ఇచ్చేందుకు అంగీకరించారన్నారు. ఇక్కడ ఉన్న 124 ఎకరాల భూమికి ఎపిఐఐసికి ఇచ్చి ఇక్కడ పరిశ్రమలు పెడతామని ప్రభుత్వం చెబుతోంది. ఏం జరుగుతుందో చూడాలి.

### ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ

# 29న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా : సిపిఎం

**ప్రజాశక్తి-నెల్లూరు** : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రల్లో పలు ప్రజా సమస్యలు సిపిఎం దృష్టికి వచ్చాయని, ఆ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో ఇప్పటికే దశల వారీ నిరసన కార్యక్రమాలు చేపట్టనప్పటికీ జిల్లా అధికారుల నుంచి స్పందన లేదని, ఈ నేపథ్యంలో ఈ నెల 29వ తేదిన కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ప్రజాచైతన్య యాత్ర పేరుతో జిల్లా వ్యాప్తంగా సిపిఎం సభ్యులు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా ఉదయగిరి, వింజమూరు, దుత్తలూరు, సీతారామపురం ప్రాంతాల్లో నాణ్యమైన తాగునీటి సరఫరా కాకపోవడం, తద్వారా ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైయిడ్ సమస్యతో తీవ్రమైన అనారోగ్యానికి గురౌతున్నారన్నారు. ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా రైతాంగం పంటలు పండించేందుకు, ప్రజల దాహార్తీ తీర్చేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. సుమారు రూ. 90 లక్షల ఎకరాల భూములు సాగుబడి చేసేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ముత్తుకూరు మండలం పైనాపురం ప్రాంతం వాసులు కాలుష్యం కారణంగా తీవ్రమైన అనారోగ్యానికి గురౌతున్నారన్నారు. ఇందుకూరుపేట మండల పరిధిలోని మత్స్యకారులు (600 కుటుంబాలు) తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యకు చూపించాలని, గత ప్రభుత్వం రూ.10 కోట్లు నిధులు కేటాయించినా పనులు పూర్తికాక పోవడంతో ఆ నిధులు వెనక్కు వెళ్లాయన్నారు. ఇంటి పన్నులు ప్రభుత్వం పెంచివేయడం దారుణమన్నారు. కార్పోరేషన్ పరిధిలో దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణ మన్నారు. టిడ్కో ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29వ తేదిన కలెక్టరేట్ ఎదుట నిర్వహించతలపెట్టి మహాధర్నా కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరు కానున్నారని, ఈ నేపథ్యంలో ప్రజలు ,వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న ఆర్థిక భారాలను తగ్గించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. అధానితో చేసుకున్న విద్యుత్తు ఒప్పందాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేసుకోవాలన్నారు. సిపిఎం నగర, రూరల్ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

## రీసర్వే ప్రక్రియ వేగవంతం

**ప్రజాశక్తి-నెల్లూరు**

భూముల రీసర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కరరావు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నెల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ నెల్లూరు డివిజన్లో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే కోసం 11 గ్రామాల్లో భూముల రీ సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు తహశీల్దార్లు, సర్వేయర్లు చర్యలు చేపట్టాలన్నారు. రీ సర్వేలోని అన్ని దశలను నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. నెల్లూరు ఆర్డీవో అనూష, జిల్లా భూసర్వే రికార్డుల ఎడి వై.నాగశేఖర్, తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నడిఆర్ఓ ఉదయ భాస్కరరావు

## కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

**ప్రజాశక్తి -నెల్లూరు** : జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 52 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం 3 వేల 88 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జెసి చెప్పారు.

ఆయిల్ బాల్స్ వేస్తున్న సిపిఎం నాయకులు

## దోమల నివారణకు చర్యలు

**ప్రజాశక్తి -నెల్లూరు** :20, 21వ డివిజన్‌లో దోమల నిర్మూలన కార్యక్రమంలో ఈ ఏరియాలో ఉన్నటువంటి కాలువలలో "ఆయిల్ బాల్స్" వేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు , రూరల్ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు సతీష్ , రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు. శ్రీనివాసులు , 20, 21వ డివిజన్ కార్యద ర్శులు, ఎన్. రమణయ్య, సిహెచ్. రత్నం, ఏ. శ్రీనివాసులు, పార్టీ సభ్యులు ఎం. గురవయ్య, ఆర్. మోహన్, ఏ. మనీ, టీ. గోపి, ఎస్ రమణయ్య, ఎస్.ముని, డి.శ్రీనివాసులు, చెన్న కష్ణ, రమణ, మరియు డీమార్ట్ ఆటో స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

## 53వ డివిజన్‌లో కమిషనర్ పర్యటన

**ప్రజాశక్తి -నెల్లూరు** :నగరపాలక సంస్థ కమిషనర్ పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక 53వ డివిజన్ పెట్రోల్ బంక్ డౌన్ గాంధీ గిరిజన కాలనీ, వారధి సెంటర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. స్థానిక 53వ డివిజన్లోని పెట్రోల్ బంకు డౌన్ వద్ద నివసిస్తున్న వారికి టిడ్కో గహాలలో ఇళ్లను అందజేయాలని సూచించారు.కార్పొరేటర్ దేవరకొండ సుజాత, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్మోహనరావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు ఉన్నారు.

## బహిరంగ వేలం

**ప్రజాశక్తి -నెల్లూరు** :నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని మార్కెట్లు, గొర్రెల, పశువుల గంజిఖానా లకు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను బహిరంగ వేలమును నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. డైకస్ రోడ్డు గొర్రెల గంజి ఖానాను రూ.3,42,000/- లకు, డైకస్ రోడ్డు చేపల మార్కెట్ ను రూ.8,14,000/- లకు, డైకాస్ రోడ్డులోని చేపలు శుభ్రపరచగా వచ్చు వ్యర్థములను రూ.3,02,000/- లకు వేలము పాటదారులు 12 నెలల కాల పరిమితికి గానూ సొంతం చేసుకున్నారు. వేలంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రుల వద్ద క్షమించాలని వేడుకుంటున్న ప్రమాద కారకులు

## తప్పయింది.. క్షమించండి..!

**ప్రజాశక్తి -వలేటివారిపాలెం** :బడేవారిపాలెం- పోకూరు మధ్యలో ఉన్న ఆక్స్‌ఫర్డ్ స్కూల్ సమీపంలో ఈనెల 18న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారకులైన కారు డ్రైవర్ ఆయన సతిమణి గురువారం మతుని స్వగ్రామమైన సింగమనేనిపల్లి గ్రామానికి చేరుకుని మృతుని తల్లిదండ్రులు బాసం వెంకటేశ్వర్లు ఆయన సతీమణి మాధవిని కలిసి ఓదర్చారు. తప్పయిందని, తమను క్షమించాలని వేడుకున్నారు. చేతి కంది వచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తమకు బాధాకరంగా ఉందని వాపోయారు.సిఎస్‌పురం నుంచి విజయవాడు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని వారు తెలిపారు.తమను క్షమించాలనిమృతుని తల్లిదండ్రులను వేడుకున్నారు. బిడ్డను పోగొట్టుకున్న బాధలో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ఆ తల్లిదండ్రులు అంత బాధలోనూ కారు డ్రైవర్ ఆయన సతీమణి ని క్షమించడం వారి పెద్ద మనసుని చాటుకుంది. కాగా ఈ ప్రమాదానికి కారణమైన కారును గుడ్లూరు పోలీస్టేషన్‌లో స్వాధీనపరిచారు.

## 'బుర్రా'ను కలిసిన వైసిపి కార్యకర్తలు

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు వైసిపి కార్యాలయంలో ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామం వాసి బుర్రా. మధుసూదన్ యాదవ్ అభిమాని అయినటువంటి అమ్మన బ్రోలు. వెంగళరావు బుర్రా. మధుసూదన్ యాదవ్‌పై అభిమానంతో అతనిపై పాటను పాడించి బుర్రా. మధుసూదన్ యాదవ్ చేతులు మీద ఆవిష్కరించారు. గురువారం వివిధ మండలాల వైసిపి నాయకులు ,కార్యకర్తలు బుర్రాను కలిసి మాట్లాడారు.

## ఈకెవైసి చేయించుకోవాలి

**ప్రజాశక్తి-కందుకూరు** : రేషన్‌కార్డు దారులు 6 ఏళ్లు నిండిన చిన్నారులకు ఈకెవైసి చేయించుకోవాలని తహాసిల్దార్ వి. లావణ్య సూచించారు. కందుకూరు పట్టణ , మండల రేషన్ షాపుల డీలర్ల సమావేశము తహశీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. లావణ్య మాట్లాడుతూ కార్డుదారులు ఈ నెల 31వ తేదీ లోగా ఈ కేవైసీ చేయించు కోవాలని పేర్కొన్నారు. ఈ కేవైసీ చేయించుకోకుండా ఉంటే ఏప్రిల్ నెల నుంచి రేషన్ నిలిచిపోతుందని ఆమె తెలిపారు. రేషన్ షాపు డీలర్లు, విఆర్ఓలు ఉన్నారు.

రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

రంజాన్ వేడుకల దృశ్యం

## ముందస్తు రంజాన్ వేడుకలు

**ప్రజాశక్తి-కందుకూరు**

పట్టణంలోని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో గురువారం ముందస్తు రంజాన్ వేడుకలు జరిగాయి. బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ క్రమశిక్షణ దాతత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అన్నారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్ద మౌలానా రియాజ్ పాల్గొని రంజాన్ విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులతో ప్రత్యేక "దువా" చేయిం చారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్,ఖర్జూరం, ఖీర్ పంచిపెట్టారు. విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొనారు.

## మేయర్ అభినందనలు

**ప్రజాశక్తి -నెల్లూరు** :నగరపాలక సంస్థ 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రణాళి కాబద్ధమైన బడ్జెట్ ను రూపొందించిన వారికీ, సర్వసభ్య సమావేశంలో విజయవంతంగా ప్రవేశపెట్టడంలో తోడ్పడిన వారందరికీ ప్రత్యేక అభినందనలను తెలుపుతున్నట్లు మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలిపారు. ఈ మేరకు ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. బడ్జెట్ సమావేశాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో సర్వ సభ్యులు అందరితో పాటు, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, అకౌంట్స్ విభాగం వారి పాత్ర ప్రశంసనీయమన్నారు.

# మమకారం.. వాత్సల్యం చూపించండి..

### మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్య కుమారి

**ప్రజాశక్తి-నెల్లూరు**

మహిళా శిశు సంక్షేమ శాఖద్వారా సేవలు పొందుతున్న తల్లీబిడ్డలు, కౌమార యువత పట్ల మమకారం, వాత్సల్యం చూపించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ సూర్య కుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగ ణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై ఆమె కలెక్టర్ ఆనంద్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మహిళలు, బాలింతలు, శిశువులకు అమలు చేస్తున్న పలు పథకాలపై ఆరా తీశారు.అంగన్‌వాడీ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణలో వంద శాతం ఫలితాలు సాధించాలన్నారు. వర్షపు నీటి సంరక్షణ కు చర్యలు తీసుకోవాలన్నారు.

**ఆత్మ సంతప్తితో పనిచేయండి : కలెక్టర్**

కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు అందరూ ఆత్మ సంతప్తితో ఉద్యోగం చేయాలని సూచించారు. చిన్నారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, ప్రతి రూపాయి కూడా చిన్నారుల మెరుగైన ఆరోగ్యం, ఉజ్వల భవిత కోసం ఉపయోగించాలని కోరారు. ఎప్పటికప్పుడు పిల్లల ఎత్తు, బరువు కచ్చితంగా నమోదు చేయాలని, హెచ్చుతగ్గులు ఉన్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

**చెక్క ఆట వస్తువులు పరిశీలన**

ఉదయగిరి కళాకారుల చేతకలెక్టర్ ఆనంద్ ప్రత్యేకంగా తయారు చేయించిన చెక్క ఆట వస్తువులను ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్య కుమారికి చూపించారు. చిన్నారులకు విజ్ఞానం, వినోదం కలిగేలా చెక్కతో వివిధ రకాల బొమ్మలు, అక్షరమాల ఆకతులను చాలా అందంగా తయారుచేశారని, రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్ ఆమెను కోరారు. వీటిని పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్యకుమారి చాలా బాగున్నాయని కితాబిచ్చి ఆ కళాకారులను అభినందించారు. అనంతరం బాలల న్యాయ చట్టం (జువైనల్ యాక్ట్) వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు .కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి జయలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నిర్మలాదేవి, డిఆర్ఓ ఉదయ భాస్కరరావు, ఆర్డీవోలు అనూష, పావని, వంశీకష్ణ, డి.ఎస్.పి సింధు ప్రియ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూర్య కుమారి

### నివాస స్థలాలకు 1000 మీటర్ల దూరంలో

# భూ సేకరణ చేయాలి

### చేవూరు గ్రామస్తులు డిమాండ్

**ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్**

రామయపట్నం పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల కోసం, ఈ ఏడాది ఫిబ్రవరి 25న దళిత కాలనీని, సాయి హైస్కూల్‌ను, చేవూరు శ్మశానాన్ని భూసేకరణ చేస్తామని తీసుకొచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని చేవూరు గ్రామస్తులు కోరుతున్నారు. సాయి పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో, 300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ఈ స్కూల్‌ను భూ సేకరణలో పెట్టినందువల్ల, చుట్టుపక్కల గ్రామాల పిల్లలు చదువు నష్టపోతారని, అలానే, దళిత కాలనీ మొత్తం భూ సేకరణ పరిధిలోకి రావడం వల్ల వందలాది మంది నిరుపేదలు, నిరాశ్రయులు అవుతారని చెబుతున్నారు. గ్రామానికి శ్మశానం లేకపోవడం వల్ల గ్రామస్తులకు ఇబ్బందులు ఎదురవుతాయని చెబుతున్నారు.వెంటనే సర్వే నెంబర్ 848, 849, 585/1, 585/2, తదితర నెంబర్లను భూ సేకరణ నుంచి మినహాయించి, వెంటనే డి నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతు న్నారు. పోర్టు వస్తే, వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, ఈ ప్రాంత ప్రజలు ఆశతో ఎదురు చూశారన్నారు.ఉన్న ఉద్యోగాలు తొలగించే పరిస్థితి ఉందన్నారు. గ్రామంలోని రైతులకు ట్రాక్టర్లు ఉన్నాయని, వాటిని పోర్టులోని చిన్న చిన్న పనులకు ఉపయోగించుకోవడం ద్వారా వాటి యజమానులకు ఉపాధి కల్పించినట్లు అవ ుతుందని గ్రామస్తులు కోరుతున్నారు.

**గ్రామస్తుల డిమాండ్లు**

గ్రామాల్లో నివసించే వ్యక్తుల దగ్గరే ప్రొక్లెయినర్లు, ఉన్నాయని వాటిని కూడా పనులకు ఉపయోగించాలని కోరుతున్నారు. భవన నిర్మాణ కార్మికులను పోర్టు పనుల్లో ఉపయోగించుకోవాలని కోరుతున్నారు. రోజువారి కూలీలుగా గ్రామస్తులనే తీసుకోవాలని కోరుతున్నారు. పోర్టు కోసం భూములు ఇచ్చి జీవనోపాధి కోల్పోయిన ప్రతి రైతుకు రైతు కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పందించి, స్థానిక యువతకు పోర్టులో ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని, అసైన్మెంట్ భూములకు మిగతా భూములతో సమానంగా డబ్బులు ఇవ్వాలని చేవూరు గ్రామ స్తుల తరపున సిపిఎం నాయకులు, ఇరువురి బ్రహ్మయ్య ., గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు .సాయి స్కూల్ అధినేత, బాసం వెంకటేశ్వర్లు, నూతలపాటి కోటప్ప నాయుడు, నూతలపాటి వెంకటేశ్వర్లు, నూతలపాటి లచ్చెర్సయ్య . సన్యాసి పిచ్చయ్య . రాజగోపాల్ కరుణాకర్ డిమాండ్ చేశారు.

రామాయపట్నం పోర్టు ప్రాంతం..

## పటిష్టంగా 'దీపం -2'

**ప్రజాశక్తి -నెల్లూరు**

ప్రభుత్వం దీపం - 2 పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని జాయింట్ కలెక్టర్ కార్తీక్ పేర్కొన్నారు. గతేడాది నవంబర్ 1 నుంచి దీపం-2 పథకం అమలు చేస్తుందని, మహిళా కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ నగదును లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు. దీపం 2 స్కీం కింద లబ్ధిదారులు సబ్సిడీ అమౌంట్ తమ ఖాతాలో జమ అయిందా లేదా చెక్ చేసుకోవాలని సూచించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

**ప్రజాశక్తి-కందుకూరు :** పట్టణంలోని 11 కె.వి వెంకటాద్రిపాలెం ఫీడర్‌లో లైన్ వర్క్ ఉన్నందు వల్ల శుక్రవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని కందుకూరు అసిస్టెంట్ ఇంజనీర్ గివి నరసిహం తెలిపారు.ఆ ఫీడర్ పరిధిలోని తానికొండ వారి కష్టాలు, రామా నాయుడు నగర్,మధుర నగర్, వెంకటాద్రిపాలెం, కనిగిరి రోడ్డు సామీలు ఏరియా, బిలాల్ నగర్,లంబాడి డొంక, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఏరియా, దూబగుంట ఏరియా విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## నారాయణను భర్తరఫ్ చేయాలి
### ఆర్‌పిఐ డిమాండ్

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి** : ప్రభుత్వ ఆదాయానికి అడ్డుపడుతున్న మంత్రి నారాయణ ను భర్తరఫ్ చేయాలి అర్ పి ఐ . డిమాండ్ చేసింది. నెల్లూరు నగరంలోని ఎన్టీఆర్ నగర్ లో 40 సంవత్సరాల నుండి మూడు వేల కుటుంబాలు నివసిస్తున్న పేద మధ్యతరగతి ప్రజల బతుకుల్లో వెలుగును మంత్రి నారాయణ అడ్డుకుంటున్నారని స్థానిక గాంధీ బొమ్మ ఆర్పిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో పత్రికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన రెవెన్యూ భూ యాక్ట్ జీ ఓ 30 ప్రకారం 2019 కి ముందు నుంచి ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదలకు ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేయమని చెబుతుంటే దాన్ని అమలు పరచకుండా అధికారులను చేయినీకుండా అడ్డుపడుతున్నారని మంత్రి నారాయణ పై ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని ఎన్టీఆర్ నగర్లో దాదాపు 3వేల పేద మధ్యతరగతి కుటుంబాలు 40 సంవత్సరాల నుంచి ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్నారన్నారు. భూ హక్కు జీవో నెంబర్ 30 ప్రకారం హక్కులను కల్పిస్తే 9 అంకణాల ఫ్లాట్ కు నాలుగు లక్షల వరకు ప్రభుత్వ నికి చెల్లించడానికి మూడు వేల కుటుంబాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వానికి దాదాపు 100 నుంచి 150 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. పేద మధ్యతరగతి బతుకుల్లో వెలుగును అడ్డుకుంటూ ప్రభుత్వా ఆదాయానికి అడ్డుపడుతున్న మంత్రి నారాయణ ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ నగర్లో 3 వేల పేద కుటుంబాలకు ప్రభుత్వం ఎప్పుడో ఇచ్చిన డీకేటి పట్టాలను రద్దు చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ ఎన్టీఆర్ నగర్లో నివసిస్తున్న మూడువేల పేద మధ్యతరగతి కుటుంబాలను ప్రభుత్వమే దగ్గరుండి రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు తీసుకుని జీవో నెంబర్ 30ని అమలు పరచాలని వాళ్ల జీవితాల్లో మీరైనా వెలుగు నింపాలని వేడుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోవూరు సురేష్, ఏ సురేష్, ఉపాధ్యక్షులు బత్తల మధుసూదన్, నగర అధ్యక్షులు వల్లూరు ధనుంజయ పాల్గొన్నారు.

## ఎన్నిక వాయిదా

**ప్రజాశక్తి-దగదర్తి** : కోరం లేక దగదర్తి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎన్నిక వాయిదా పడింది. 9 మంది సభ్యులు గైర్హాజర్‌తో కోరమలేని కారణంగా ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యక్ష పదవి ఎన్నికను శుక్రవారం వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. కావలి మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బుధవారం రాత్రి మండల పరిషత్ అధ్యక్షుడు తాళ్లూరు ప్రసాద్ నాయుడు ఇంటికి చేరుకుని బీఫామ్ అందించగా గురువారం ఉదయం నాటికి 9 మంది వైకాపా ఎంపీలు అజ్ఞాతంలోకి వెళ్లినట్లుగా తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే ధోరణి నచ్చకనే ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధి పనులు తీరు నడవడిక కారణంగా ఎమ్మెల్యేకి టచ్ లోకి వెళ్లినట్లుగా మండలంలో జోరుగా ప్రచారం సాగుతోంది.

దగదర్తి వైసీపీలో ఒడిదుడుకులు : దగదర్తి వైసీపీలో భారీ స్థాయిలో ఒడిదుడుకులు చోటు చేసుకుంటున్నాయన్న వార్తలు గుప్పుమంటున్నాయి మండలంలో జరిగే శాసనసభ్యులు పర్యటనలో చెన్నూరు పంచాయతీ కొండ వారి పాలెం గ్రామానికి చెందిన గున్నం రెడ్డి హరి కిషోర్ రెడ్డి చెన్నూరు మరియు తురుమెర్ల ఎంపిటీసీల తో సహా టిడిపిలో చేరుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి శుక్రవారం జరగబోయే మండల ఉపాధ్యక్షులు ఎన్నిక పదవి వైసీపీ ఎంపిటీసీలు ఎంతమంది వైసీపీకి మద్దతు ఇస్తారు. ఎంతమంది టీడీపీ వైపు చేరుతారు అన్న ఆసక్తి మండల ప్రజల్లో నెలకొని ఉంది. మండలంలో తమని కాదని వేరే ఎవరిని పార్టీలో చేర్చుకోరాదంటూ హుకుం జారీ చేస్తున్న మాలపాటి సోదరుల మాటలు ఏ మేరకు చెల్లుబాటు అవుతాయో శుక్రవారం ఎంత మంది వైసీపీ నాయకులు టిడిపిలో చేరుతారు అన్న చర్చలు మండల ప్రజల్లో జోరుగా సాగుతున్నాయి.

## ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలి.

**ప్రజాశక్తి-బిట్రగుంట**: మారుతున్న కాలాన్ని బట్టి ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒకసారి కేన్సర్ పరీక్షను చేయించుకోవాలని హెచ్ సి ఎం ఎస్ ఆర్ కేన్సర్ డాక్టర్ ఆళ్ల దీప్తి పేర్కొన్నారు. హెచ్ ,సి ,జి. ఎం ,ఎస్, ఆర్ కేన్సర్ సెంటర్ ఒంగోలు, అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ బాల శైలజ వారి సంయుక్త ఆధ్వర్యంలో కేన్సర్ అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా బాల శైలజ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది పాల్గొన్నారని,వారిలో 12 మందికి స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించామన్నారు. బి,పి షుగర్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల, గండూరి శ్రీనివాసులు, అక్షయ ఉమెన్ అసోసియేషన్ డెవలప్మెంట్ జి బాల శైలజ , హెచ్, సి ,జి ,ఎంఎస్ఆర్ క్యాన్సర్ సెంటర్ వైద్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకాణిపై అక్రమ కేసులు దుర్మార్గం

**ప్రజాశక్తి-ఉలవపాడు**: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వం దుర్మార్గపు చర్య అని వైసిపి జెసిఎస్ మండల కన్వీనర్ వెలిచెర్ల ధన కోటి పేర్కొన్నారు.గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ లో అరాచక పాలన కొనసాగుతూ ఉందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ప్రశ్నించే హక్కును కోల్పోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రతిపక్షంలోని

నాయకుల గొంతు నొక్కే విధంగా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వానికి త్వరలోనే రాష్ట్రంలోని ప్రజలందరూ బుద్ధి చెబుతారన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఆచరణలో పెట్టకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసే విధానాన్ని అందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలోనీ మేధావులు , కమ్యూనిస్టులు ఆంధ్రలో అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగ విధానాన్ని ఖండించాలని మనవి చేసుకుంటు న్నామన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే అలాంటి వారిపై కేసులు పెట్టి జైల్లో పెట్టడం ఆనవాయితీ అయిపోయిందన్నారు. ఈ పాలన ఎంతో కాలం కొనసాగదన్నారు. ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు.

## ఉగాది సంబరాలను విజయవంతం చేయాలి

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆత్మకూరులోని తెలుగు భారతిసేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 29న విశ్వావసు నామ ఉగాది సంబరాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ఎన్ సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి ఏపి వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మేదాహైస్కూల్ లోని అభ్యుదయ కవితా పితామహుడు కవిశేఖర గురజాడ అప్పారావు ప్రాంగ ణంలో సంబరాలు నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 6.30 గంటలకు మంగళవాయిద్యాలు, జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, రాత్రి 7 గంటల నుండి సభా కార్యక్రమాలు, ఉగాది ప్రాశస్త్యం, అతిధులకు, దాతలకు సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని రాత్రి 8 గంటలకు విజయదుర్గ బందంతో కోలాట కార్యక్రమాలు నిర్వహిస్తారని, మేధాపాఠశాల విద్యార్థులతో సంప్రదాయ, జానపద గేయాలకు నత్యప్రదర్శన, దుర్యోధన ఏకపాత్రాభియనం, సత్యహరిశ్చంద కాటి సీను వంటి కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగు భారతి సేవా సమితి ఆత్మీయ సలహాదారు, నిత్యాన్నదాత, సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వరరెడ్డి హాజరుకానున్నారని, ఉగాది సంబరాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సిమెంటు రోడ్డు నిర్మాణపనులు ..

## ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో సిమెంట్ రోడ్డు

**ప్రజాశక్తి-బిట్రగుంట**: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో సిమెంట్ రోడ్డు గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని బోగోలు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు స్థానిక టిడిపి సీనియర్ నాయకులు ఎల్ సుధీర్ బాబు, కిషోర్ ,శ్రీధర్, శివకోటయ్య పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ బోగోలు మండల అభివృద్ధికి కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి సహకా రంతో ఐదు లక్షల నిధులతో రామస్వామి పాలెం లో చర్చి నుంచి శివకోటయ్య ఇంటి మీదుగా డాక్టర్ ఏడుకొండలు ఇంటి వరకు సిమెంట్ రోడ్డును వేస్తున్నామన్నారు. మండలంలో పెండింగ్‌లోని సిమెంట్ రోడ్లన్నీ ఎమ్మెల్యే దగ్గుబాటి కృష్ణారెడ్డి సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# "అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం"

### "కాకాణి"కి నేతలు మద్దతు

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

టిడిపి ప్రభుత్వ ఆక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటామని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. కాకాణిపై కేసు నమోదైనప్పటి నుంచి గత నాలుగు రోజులుగా కాకాణి నివాసానికి భారీగా ఆపార్టీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలొస్తున్నారు. కాకాణితో కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి , సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య తదితరులు భేటి అయ్యారు. ఈ సందర్భంగా తనను కలిసిన నేతలతో కాకాణి మాట్లాడుతూ అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం తప్ప, భయపడే ప్రసక్తే లేదన్నారు. .నాకోసం గత నాలుగు రోజులుగా రేయింబవళ్లు మా నివాసం వద్దే, నాకు రక్షణగా నిలబడిన వైసిపి నాయకులను, కార్యకర్తలను చూస్తే, గర్వంగా అనిపిస్తుందన్నారు. జగనన్న నాయకత్వంలో ఏ చిన్న కార్యకర్తకు అన్యాయం జరిగినా, సంఘటితంగా అందరం నిలబడతామనే స్ఫూర్తి నింపిన నెల్లూరు జిల్లా వైసిపి శ్రేణులకు హ్యాట్సాఫ్ అన్నారు. కూటమి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు పన్ని అక్రమ కేసులు బనాయించి, జైళ్లకు పంపాలని చూస్తే, ప్రజలు తిరగబడి రోడ్లపై వస్తారని, నాపై మోపిన అక్రమ

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

కేసు విషయంలో రుజువైందన్నారు. పోలీసులు మాత్రం రోజుకు ఒక్కరిని తీసుకువచ్చి, తప్పుడు స్టేట్ మెంట్లు నమోదు చేసే పనిలో బిజీ బిజీగా ఉన్నారన్నారు. పోలీసు వ్యవస్థ పక్షపాత వైఖరి వ్యవహరిస్తున్నా, న్యాయస్థానాల ద్వారా న్యాయం జరుగుతుందన్న నమ్మకం మాకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తా మంటున్న ఉడత బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరన్నారు. నాపై అక్రమ కేసు విషయంలో నాకు అండగా నిలిచిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరీ ముఖ్యంగా, సర్వేపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి నా హృదయపూర్వక ధన్యవాదాలన్నారు.

# సీతారామపురం బైపాస్ ఎప్పటికి పూర్తి చేస్తారు..

### పార్లమెంట్‌లో వేమిరెడ్డి

**ప్రజాశకి-నెల్లూరు ప్రతినిధి**

నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారి-167 పై సీతారామపురం బైపాస్ ఎప్పటికి పూర్తవుతుందో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. లోక్‌సభలో గురువారం ఈ మేరకు పలు ప్రశ్నలు వేశారు. బైపాస్ విస్తరణను ఫిబ్రవరి 2025 నాటికి పూర్తి చేయాలని



లక్ష్యంగా పెట్టుకున్నారా అని ఆరా తీశారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటివరకు 70 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయన్ని వాస్తవమేనా అని వివరాలు కోరారు. ఎంపి వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 167 జాతీయ రహదారి ఆధునికీకరణ, పునరావాసంలో భాగంగా సీతారామపురానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయబడిందన్నారు. ఆగస్టు 2024 నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఫిబ్రవరి, 2023లో ప్రాజెక్టు ప్రారంభమైందన్నారు. 20.12.2024న సీతారామపురం బైపాస్‌లో కాంక్రీట్ పనులు పూర్తి అయ్యాయన్నారు. 15.03.2025న రహదారిపై గ్రామాల పేర్ల బోర్డుల ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరించారు. కడప-నెల్లూరు సరిహద్దును శీతారంపురం నుండి కలిపే ఈ మొత్తం ప్రాజెక్ట్ లో ఫిజికల్ వర్క్ ప్రస్తుతం దాదాపు 93% పూర్తయినట్లు చెప్పారు. ప్రాజెక్ట్ ఈ ఏడాది మే నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## 29న మెగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**+మండలంలోని మహిమలూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర మహిమ ట్రస్టు, అపోలో హాస్పిటల్స్ వైద్య నిపుణుల బృందంచే సంయుక్తంగా శనివారం మెగా ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ వైద్యశిబిరంలో పలు విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ శిరీష దేవరకోన, డాక్టర్ ఎందేటి భరత్ వ్యాస్, డాక్టర్లు రాజశేఖర్, శ్రావణిరెడ్డి మునగాల, రాచూరు వెంకట జ్యోత్స్న, రవికిరణ్, పెంచలయ్య, కుమారిలు హాజరై ఉచిత ఆరోగ్య వైద్యసేవలను అందించనున్నారు. ఈ ఉచిత మెగా ఆరోగ్య వైద్యశిబిర ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,కలెక్టర్ ఓ ఆనంద్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుజాత, ఆత్మకూరు ఆర్డీఓ భూమిరెడ్డి పావని, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడముల సుధాకర్ రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్యపరీక్షల అనంతరం వైద్యుల సలహాచే అవసరమైన మందులను ఉచితంగా అందచేస్తున్నట్లు, తెలిపారు.

## ప్రజాశక్తి ఉద్యోగి కరుణానిధికి పితృవియోగం

**ప్రజాశక్తి-కోవూరు**: ప్రజాశక్తిలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కరుణానిధి తండ్రి గొట్టిపల్లి జయపాల్ (60)గురువారం ఉదయం హఠాన్మరణం చెందారు. ఒక్కసారిగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, తిరకాల దయాకర్, ప్రజాశక్తి మేనేజర్ కె.కోటేశ్వరరావు, డెస్క్ ఇన్‌ఛార్జి యు.వి.రమణయ్య, కత్తిబాబు, మహేష్, శ్రీనివాసులు, సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వెలుగు భాస్కర్‌కు మాతృవియోగం

**ప్రజాశక్తి-కోవూరు**: మాజీ డివైఎఫ్ఐ నాయకులు వెలుగు విజయభాస్కర్ తల్లి ""గుంజి మస్తానమ్మ (75) గురువారం మృతిచెందారు. ఆమె కోవూరులో మూడ్రోజుల క్రితం రోడ్డు దాటుతుండగా స్కూటర్ ఢీకొంది. దీంతో ఆమె ఆస్పత్రిలో చికిత్సపొందుతూ గురువారం మృతిచెందారు. ఆమె భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, తిరకాల దయాకర్, గండవరపు శేషయ్య, సుబ్బారావు, కాలేషా తదితరులు సందర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఏకగ్రీవ చైర్మన్ ఎన్నికపై కల్లూరి హర్షం...

**ప్రజాశక్తి - ఉదయగిరి**: కడప జిల్లా పరిషత్ చైర్మన్ బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ, ఎం ఆర్ జి ఆర్ ముత్యాల రామ గోవిందం రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికపై శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గోవిందం రెడ్డి అన్న ఏకగ్రీవ ఎన్నిక హర్షించదగ్గ విషయమని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ సందర్భంగా తమ అన్న పై నమ్మకం ఉంచి విజయాన్ని చేకూర్చి ఈ పదవిని అందించిన అధికారులు నాయకులకు ప్రతి ఒక్కరు అభినందనలు తెలిపారు. అనంతరం వెనుకబడిన మట్ట ప్రాంతాలైన ఉదయగిరి సీతారాంపురం -దుత్తలూరు 167 బిజి జాతీయ రహదారి సిబ్బంది సభ్యులు మండలాల నాయకులు స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేసి శుభాకాంక్షలతో హర్షం వ్యక్తం చేశారన్నారు.

### కొల్లారెడ్డి సోదరుల వ్యూహం సక్సెస్
## అనూహ్యంగా టీడీపీయే ఉప సర్పంచ్

**ప్రజాశక్తి-కోవూరు**: కోవూరు మండలం, ఇనమడుగు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవికి గురువారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ఎన్నికల అధికారి ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు పర్యవేక్షణలో స్థానిక సచివాలయంలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం ఇనమడుగు గ్రామ పంచాయతీకి సంబంధించి 14 వార్డులు ఉండగా.. అందులో 8 వార్డులు వైసీపీ, 6 వార్డులు టీడీపీ కైవసం చేసుకుంది. గతంలో ఉపసర్పంచ్ గా ఉన్న మణికంఠ పదవికి రాజీనామా చేయడంతో ప్రస్తుతం ఉప సర్పంచ్ ఎన్నికకు అనివార్యమైంది. గురువారం జరిగిన ఎన్నికల్లో వైసీపీ మద్దతుగా గ్రామ సర్పంచ్ . ప్రమీలమ్మ, ఎన్. శ్రీనివాసులు(5వ వార్డు) బి. వెంకటరత్నం, ఏ. ఉషారాణి, జె. సుమన్, కె. నారాయణరెడ్డి, టి, శీనయ్యలు హాజరయ్యారు, టీడీపీ మద్దతుగా చేజర్ల మోహన్ (9వార్డు) ఆర్. నరేంద్ర, డి. లావణయ్య, ఎస్. కామాక్షి, యు. లక్ష్మీప్రసన్న, పి. స్రవంతిలు హజరయ్యారు. మొత్తం 14 మందికి గానూ రెండు వార్డు సభ్యులు ఈ ఎన్నికలకు హాజరు కాలేదు. పటిష్టమైన బందోబస్తు మధ్య వెంకటాచలం సీఐ సుబ్బారావు, ట్రైనీ డీఎస్పీ ఏ. శివప్రియ, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, ఎస్సై భాదర్ బాషాలు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

**- అనూహ్యంగా..**

వాస్తవంగా వైసీపీ మద్దతు అభ్యర్థిగా నందం శ్రీనివాసులు బరిలో దిగారు. వీరికి సర్పంచి కలిసి మొత్తం 7 ఓట్లు వచ్చే అవకాశం ఉంది. టీడీపీ మద్దతు అభ్యర్థిగా చేజర్ల మోహన్ రంగంలోకి దిగారు. వీరికి కేవలం 6 మంది వార్డు సభ్యులు మాత్రమే ఉన్నారు. తీరా ఎన్నికలు జరిగే సమయానికి వైసీపీ అభ్యర్థిగా గెలిచిన 8వ వార్డు అభ్యర్థి అంబటి ఉషారాణి టీడీపీ మద్దతుతో పోటీ చేస్తున్న చేజర్ల మోహనకు చేతులెత్తారు. దీంతో మొత్తం 7 ఓట్లతో మోహన్ గెలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికైన మోహన్కు దవీకరణ పత్రాన్ని అందజేశారు. గత మూడు రోజులుగా కొల్లారెడ్డి సోదరులు ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్కుమార్రెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్రెడ్డితో ప్రత్యేకంగా మంతనాలు జరిపి ఉప సర్పంచ్ పదవిని ఏ విధంగా అయినా అధికార పార్టీ గెలుచుకోవాలనే గట్టి ధీమాతో ఎవరికి తెలియకుండా చాపకింద నీరుగా ప్రయత్నాలు ప్రారంభించి వైసీపీ వార్డు అభ్యర్థి ఉషారాణి తమ పార్టీకి ఓటు వేసేలా దృష్టి సారించి విజయం సాధించారు. దీంతో ఇనమడుగు తెలుగుదేశం పార్టీలో పండుగ వాతావరణం నెలకొంది.



మాట్లాడుతున్న తహశీల్దార్ నిర్మలానందబాబా

## ఈకెవైసి తప్పనిసరి చేసుకోవాలి

**ప్రజాశక్తి-కోవూరు**

:మండలంలోని రేషన్ కార్డుదారులంతా ఈనెలాఖరు లోగా తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండలానికి సంబంధించి మొత్తం 61674 యూనిట్లు కార్డులో ఉన్నాయని, ఇప్పటివకు 55601 యూనిట్లకు ఈకేవైసీ పూర్తి కావడం జరిగిందన్నారు. మిగిలిన 6073 యూనిట్లకు ఈ నెలాఖరులోపు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలన్నారు. ఈకేవైసీ కోసం డీలర్ల దగ్గర ఉన్న ఈ పాస్ మిషన్లో గానీ, వీఆర్వో లాగిన్లో గానీ ఈకేవైసీ చేసుకోవచ్చని తెలిపారు.

## రేపు మంత్రి 'ఆనం'పర్యటన

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఈనెల 29వ తేదీ శనివారం ఆత్మకూరులో పర్యటించనున్నారని ఆయన క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. 29వ తేది ఉదయం 9 గంటలకు మున్సిపల్ బస్టాండ్ సెంటర్ లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకా విష్కరణ కార్యక్ర మంలో పాల్గొంటారన్నారు. అనంతరం మండలం లోని మహిమలూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డితో కలసి మెగా మెడికల్ క్యాంప్ ను ప్రారంభిస్తారని తెలిపారు. రూ.74లక్షలతో నూతనంగా నిర్మించిన కోటపాడు రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొం టారని పేర్కొన్నారు. ఉదయం 11.30 గంటలకు ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగే బడ్జెట్ సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

## రాష్ట్ర జనరల్ సెక్రటరీగా 'గుంటుపల్లి'.

**ప్రజాశక్తి-బిట్రగుంట**

ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా కావలి ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంగళగిరి లోని వైష్ణవి కళ్యాణ మండపం లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 250 మంది వివిధ కాలేజీల కరస్పాండెంట్స్ హాజరై రాజ్ కుమార్ చౌదరి ని రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా ఎన్నుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ కాలేజీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన కరస్పాండెంట్లకు ధన్యవాదాలు తెలిపారు.

## భూమి పూజ

**ప్రజాశక్తి-దగదర్తి**

మాజీ ముఖ్యమంత్రి తారక రామారావు రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టకు భూమి పూజను ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మాలపాటి రవీందర్ నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు మాలపాటి సుధాకర్ నాయుడు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తారక రామారావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిన మహనీయులని కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకుడు మాలపాటి భాను ప్రకాష్, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై సమీక్ష

**ప్రజాశక్తి-దగదర్తి**

2023 నుంచి 2024 వరకు జరిగిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించగా 20 పంచాయతీలకు 6.80,293 రూపాయలు అవినీతి జరిగినట్లు గుర్తించారు. దీనిపై స్థానిక కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా డ్వామా పీడీ గంగాభవాని హాజరయ్యారు. డిఇఓ విజయలక్ష్మి, వెంకట్ రెడ్డి, మృదుల, కోనయ్య .ఆవులయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రకాష్, అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సర్పంచులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాశక్తి-మర్రిపాడు**

మండలంలోని పెగళ్లపాడు గ్రామానికి చెందిన డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు కొద్దిరోజుల క్రితం మేస్త్రి పని చేస్తూ బిల్డింగ్ పైనుంచి జారి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి కాలు చేయి విరిగి మంచానికి పరిమితమయ్యాడు. ఆయనకు మైత్రి ఫౌండేషన్ ద్వారా జనసేన పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు డబ్బు కొట్టు నాగరాజు యాదవ్ రూ.9 వేలు ఆర్థిక సహాయం చేశారు.

## వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాశక్తి-సంగం**

సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి వైద్య సిబ్బందితో వేసవి దృష్ట్యా సమావేశం నిర్వహించారు. మండలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వృద్ధులు,చిన్న పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధుల బాధపడుతున్న వారు వడగాల్పులకు తగిన జాగ్రతలు తీసుకోవా లన్నారు.సచివాలయాలలో,హెల్త్ సబ్ సెంటర్లలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు.అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదనీ సూచించారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాశక్తి-వరికుంటపాడు**: మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు నిత్యావసర సరుకులను గురువారం జనసేన పార్టీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు రసూల్, జిల్లా కార్యదర్శి రవీంద్ర అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కుంటుబడిన నిరుపేద ముస్లింల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతో మారబోతుందన్నారు. మసీదుల మరమ్మతులు అభివృద్ధి కాకుండా ఇమాములు మోజోన్లకు వేతనాలు ఇవ్వడం గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే ధ్యేయంతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, డి.రవి, తోటల చెరువుపల్లి గ్రామ నాయకులు కాకుమని వెంకట్, వెంగళరావు, మారేళ్ల రజాక్, దగ్గుపాటి రవి, మానం నిఖిల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మెకానిక్ దుర్మరణం

**ప్రజాశక్తి-అనంతసాగరం**

రోడ్డు ప్రమాదంలో ఏసి మెకానిక్ దుర్మరణం చెందారు. ఈసంఘటన మండలంలోని పాతాళపల్లి హైవేపై గురువారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. అనంతసాగరం గ్రామానికి చెందిన హమీద్(30)మెకానిక్ మండలంలో ఉండే గ్రామాల్లో పనులు చేసుకుని జీవిస్తున్నాడు.తన పని చేసుకుని వస్తున్న క్రమంలో పాతాళపల్లి హై వే మీద అతి వేగంగా వస్తున్న స్కూటర్ ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇఫ్తార్ విందు

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట**

మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు నిర్వహించడం జరుగుతుందని వైసిపి యువ నాయకులు బట్టేపాటి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని జగదేవి పేటలో ముస్లిం సోదరులు నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి విందు చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు.కార్యక్రమంలో చాన్‌బాషా, కరిముల్లా, వెంకట కృష్ణారెడ్డి, రవిచంద్ర రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాల్లో పరిశీలన

**ప్రజాశక్తి-విడవలూరు**

మండల పరిధిలోని ఊటుకూరు పెద్దపాలెంలో గురువారం ఎంపీడీఓ నగేష్ కుమారి ఆధార్ కేంద్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్లోని తప్పులను ప్రతి ఒక్కరూ సరి చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిగా ఏకుల శేషమ్మ

**ప్రజాశక్తి-విడవలూరు**

మండలం ఎంపీపీగా ఏ కుల శేషమ్మ గురువారం నియమితులయ్యారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్ రావు తెలిపారు. మండలంలో మొత్తం 15 మంది ఎంపీటీసీలకు గాను ఏ కుల శేషమ్మ ఎంపీపీగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎంపీడీఓ నగేష్ కుమారి, తహశీల్దార్ చంద్రశేఖర్,ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో పొలం పిలుస్తోంది

**ప్రజాశక్తి-కోవూరు**

వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు పోలంపిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు డి సుజాత కోరారు.మండలంలోని గంగవరంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది .అందులో భాగంగా ఆమె మాట్లాడారు గంగవరం గ్రామంలో పెసలు సాగు చేయు పొలాలు సందర్శించడం జరిగింది. సమావేశంలో ఏ ఓ ఇందిరావతి, సహాయకులు చాద్విక, రైతులు లక్ష్మీనరసారెడ్డి పాల్గొన్నారు.

**In the Court of the I Addl. Junior Civil Judge : Nellore**
**O.S.No. 206 / 2023**

**Punjab National Bak,**
RR Street Branch, Nellore.
Represented by its
**Branch Manager** - Plaintiff
Vs
**New Divya Shopee, Proprietor :**
**Duvvuru Siva Kumar,** - Defendant

**Notice**

To,
**New Divya Shopee, Proprietor :**
**Duvvuru Siva Kumar,**
S/o **Mohanaiah,** Door No.15/70-03,
Childrens Park Road, Aditya Nagar,
Nellore-2, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-04-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**Sk. Yasdani,** B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

**IN THE HIGH COURT OF JUDICATURE AT MADRAS**
**(Civil Appellate Jurisdiction)**
**CMP 15074/2023**
**S.A. No.486 of 2023**

1. K.R.Rahman Khan, Son of Kareem Khan
2. Farooq Khan, Son of Rahman Khan
3. Farheen Fathima, Daughter of Rahman Khan

... Appellant

-VS-

(1) C.Anusuya Amma, Wife of C.Padmanabha Redd
(2) G.Nawaz, Son of K.Gani
(3) Dr.C.Mohan Reddy Son of C.Padmanabha Reddy,
(4) The Commissioner Corporation of Chennai

... Respondent

TO
C.Anusuya Amma, W/o. C.Padmanabha Reddy
No.165, M.T.H. Road, Villivakkam, Chennai-600 049
Also at:
C.Anusuya Amma, W/o. C.Padmanabha Reddy
Manubalu, Nellore District Andhra Pradesh

The above Second Appeal filed by the Appellant against you Against the order of A.S 244 of 2017 came up for hearing on 03.03.2025 before the Hon'ble High Court of Madras and the Learned Judge ordered notice to you, returnable by 08.04.2025

Please take notice that the above Appeal is posted on **08.04.2025** for your appearance and appear on that day at **10.30** a.m, either in person or through your counsel duly instructed, failing which the Case will be decided on merits in your absence.

**M/S INAMDAR AMEENUR RAHMAN**
Counsel for Appellant